# కష్టాలు అధిగమించి.. కొలువు సాధించి

• పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన యువతీ, యువకులు

పోలీస్ కొలువు సాధించాలన్నది వారి కల. అందుకు తగ్గట్టుగా శిక్షణ తీసుకోవడమే కాకుండా రాత్రింబవళ్లు శ్రమించారు. దేహదారుఢ్య పరీక్షలతో పాటు రాత పరీక్షల్లోనూ సత్తా చాటారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి ఉద్యోగాలు సాధించారు. ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుళ్ల ఫలితాల్లో కొలువుల సాధించిన అభ్యర్థుల మనోగతం

## సోదరుడు నేవీలో.. అక్క కానిస్టేబుల్‌గా



భీంపూర్, అక్టోబర్ 8 : భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామానికి చెందిన అంకిత సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. ఆమె తమ్ముడు అంకుశ్ నేవీలో ఉద్యోగం చేస్తున్నాడు. అంకిత బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ చేసింది. తల్లిదండ్రులు కొక్కెరి విలాస్-భూమక్క వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. అంకితకు అందర్‌బంద్ గ్రామానికి చెందిన రైతు పెండెపు కిరణ్‌తో వివాహం జరిగింది. వారికి ఒక బాబు. తల్లిదండ్రులు, భర్త ప్రోత్సాహంతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను.

**- పెండెపు అంకిత యాదవ్, కరంజి(టీ), భీంపూర్ మండలం**

## సర్కారు సౌకర్యాలతోనే పోలీసుగా..



జైనథ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన సొంటన్న-అమ్మక్క దంపతుల కూతురు నల్ల కృష్ణవేణి ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. కొద్ది నెలల క్రితం భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామానికి చెందిన నల్ల దత్తుతో వివాహం జరిగింది. మామ హన్మాండ్లు డప్పు కళాకారుడు. నల్ల కృష్ణవేణి కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ బీఈడీ చదివింది. భర్త దత్తు కూడా కాకతీయ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. నల్ల కృష్ణవేణి రెండో ప్రయత్నంలో ఏఆర్ పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. ప్రభుత్వ స్టడీ సర్కిల్, గ్రంథాలయాలు , నమస్తే తెలంగాణ నిపుణ ఉపయుక్తమయ్యాయి. భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించానని కృష్ణవేణి తెలిపింది.

**- నల్ల కృష్ణవేణి, కరంజి(టీ), భీంపూర్**

## అన్నయ్య ప్రోత్సాహంతో..



భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామానికి చెందిన సిల్వర్ చిన్నయ్య-ఆశమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. రెండో కుమారుడు రవీందర్ రెండో ప్రయత్నంలో ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ తన పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. అన్నయ్య రాజు హైదరాబాద్‌లో ఐఐసీటీలో ఆర్గనిక్ కెమిస్ట్రీలో పీజీ పూర్తి చేసి పరిశోధన చేస్తున్నాడు. అన్నయ్య సూచనతో శిక్షణ తీసుకొని ఉద్యోగం సాధించాను.

**- సిల్వర్ రవీందర్ , కరంజి(టీ), భీంపూర్ మండలం**

## భర్త ప్రోత్సాహంతో..



తలమడుగు, అక్టోబర్ 8 : తలమడుగు మండలం కుచులాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శిల్ప పీజీ పూర్తి చేసింది. వివాహం తర్వాత భర్త సత్యనారాయణ ఆమెకు అండగా నిలిచారు. కానిస్టేబుల్ కావలనే కోరిక ఉండడంతో నా భర్త నన్ను ప్రోత్సాహించి పోలీస్ పరీక్షకు బీసీ స్టడీ సర్కిల్‌తో పాటు ఈవెంట్‌కు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఆయన సహకారంతోనే కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. ప్రతి మహిళకు భర్త, కుటుంబీకుల ప్రోత్సాహం ఉంటే ఏదైన సాధించవచ్చు.

**- కుమ్మరి శిల్ప, కుచులాపూర్, తలమడుగు**

## అక్కాచెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు



ఉట్నూర్, అక్టోబర్ 8 : ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి పల్లికొండ లింగన్న సులోచనకు ముగ్గురు కూతుర్లు. పెద్ద కూతురు లావణ్య గురుకులంలోని హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో, రెండో కూతురు గీత ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందింది. మూడో కూతురు సౌజన్య ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. ఒకే కుటుంబంలో ముగ్గురు ఉద్యోగాలు సాధించారు. తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేస్తుంటారు. గతంలో సౌజన్య పలు ఉద్యోగాల్లో ఇంటర్వ్యూ దాకా వెళ్లి రావడంతో పట్టుబడి చదివి పోలీస్ ఉద్యోగాన్ని సాధించింది.

# బీసీ బంధుతో కులవృత్తులకు తోడ్పాటు

• ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి
• లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఇచ్చోడ, అక్టోబర్ 8: కుల వృత్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు కింద రూ.1లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తోందని ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గాడ్గె సుభాష్, శివకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇచ్చోడ ఉపసర్పంచ్ శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇచ్చోడ: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**సిరికొండలో..**

సిరికొండలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమృత్‌రావ్ బీసీ కులస్తులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పొన్న సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సూర్యకాంత్, బీఆర్ఎస్ నాయకులు ఎక్బాల్, సూర్యకాంత్, లతీఫ్, పెంటన్న, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, సునీల్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, అక్టోబర్ 8 : బజార్‌హత్నూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు రెండోవిడుత బీసీ బంధు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లావణ్య, జడ్పీటీసీ నర్సయ్య బీసీ బంధు లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నర్సయ్య మాట్లాడుతూ బీసీలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాథోడ్ రాధ, ఎంపీవో మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునీల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న పాల్గొన్నారు.

**ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే బీసీబంధు**



నేరడిగొండలో బీసీ బంధు చెక్కులను అందజేస్తున్న ఎంపీపీ, తదితరులు

భీంపూర్, అక్టోబర్ 8 : బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి అందిస్తున్నదని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. భీంపూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, ఎంపీవో వినోద్, సర్పంచ్‌లు మడావి లింబాజీ, బాదర్, హనుమద్దాసు, బక్కి అజయ్‌యాదవ్, ఎంపీటీసీలు భోజన్న యాదవ్, అన్నపూర్ణ పంచాయతీ కార్యదర్శులు సాయినందన, నితిన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు జహూర్ అహ్మద్, కుడిమెత సంతోష్ , కపిల్, పురుషోత్తం, పాండురంగ్, రాథోడ్ ఉత్తమ్, రవీందర్, ధరమ్‌సింగ్ పాల్గొన్నారు.

**నేరడిగొండలో..**

నేరడిగొండ, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాథోడ్ సజన్ 21 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు విశాల్, రాజు, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన పాల్గొన్నారు..



బజార్‌హత్నూర్ : బీసీ బంధు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు



భీంపూర్: చెక్కులు అందజేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీడీవో

## బీఆర్ఎస్‌లో 60 కుటుంబాలు చేరిక



ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గ్రామస్తులు

బోథ్, అక్టోబర్ 8 : చింతలబోరి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దగూడకు చెందిన 60 కుటుంబాలు ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే తీరుస్తుందని భరోసాతో పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బీసీ బంధు చెక్కుల పంపిణీ**

బోథ్, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ 35 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, సర్పంచ్ సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్, అల్లకొండ ప్రశాంత్, జీ శ్రీనివాస్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

ఇచ్చోడ, అక్టోబర్ 8 : ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం మాదాపూర్ గ్రామంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ పర్యటించి మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, ఎంపీటీసీలు సుభాష్, గణేశ్, నాయకులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో సహకారం అందించడం అభినందనీయం

గుడిహత్నూర్, అక్టోబర్ 8 : సమాజ సేవలో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావ్ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని ఎల్ఐసీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ కిరణ్‌కుమారి అన్నారు. మండలంలోని రాగాపూర్ గ్రామంలో ఆదివారం మినరల్ వాటర్ ప్లాంటేషన్, అనియత విద్యా కేంద్రాన్ని ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు దౌలత్‌రావ్, పీపుల్స్‌ఫర్ ఇండియా జిల్లా కన్వీనర్ జీ గణేశ్, కుమ్రం కోటేశ్, కోట్నాక్ తిరుపతి, పెందూర్ విశ్వనాథ్, హైకోర్టు న్యాయవాది అనిల్, గ్రామ పటేల్ కుమ్రం లక్ష్మణ్, సర్పంచ్ శంభు, భీంరావ్, భరత్, ఆదివాసీ సమాజ పెద్దలు పాల్గొన్నారు.

## రాయిసెంటర్ కమిటీ ఎన్నిక

బోథ్, అక్టోబర్ 8 : పట్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం రాయిసెంటర్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆడెం భీంరావ్, సార్‌మేడిగా మడావి భీంరావ్, బంక గంగయ్య, ఉపసార్‌మేడిలుగా మడావి శ్రీనివాస్, గీతాధర్, ఖజానాధర్, దుర్వ విశ్వేశ్వర్ రావ్, సలహాదారులుగా పంద్రం శంకర్, మడావి లాల్‌దేవ్, తొడసం భూమన్న, నాగోరావ్, ఆడెం పొల్లన్న, ఆడెం నాందేవ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో 15 గ్రామాల ప్రతినిధులు, పటేల్, పూజారి, మహాసన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్నికైన కమిటీ సభ్యులు